NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం 14-4-2025




# దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్‌లో 15న పూజా కార్యక్రమాలు

**తదుపరి నూతన వ్యాపారం ప్రారంభం**
**విజయవంతం చేయాలని కోరిన**
**బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో ఈనెల 15 వ తేదీన మంగళవారం రోజున ఉదయం 11 - 30 నిమిషాలకు దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ యందు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి నూతన వ్యాపారాన్ని ప్రారంభమగునని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క ఏజెంట్ మిత్రులు తప్పకుండా కనీసం ఒక పాలసీతో నైనా వచ్చి పూజా కార్యక్రమంలో విజయవంతం చేయాలని తెలిపారు. శాంతికి చిహ్నంగా భావించే తెలుపు రంగు చొక్కా ధరించి పూజా కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బొడ యాదగిరి గౌడ్





హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్13):

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని హైదరాబాద్ బర్కత్ పుర లోని తన నివాసంలో మర్యాదగా పూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ యాదగిరి గౌడ్ .

# తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీపాద రావు వర్ధంతి

**ఘనంగా నివాళులు అర్పించిన బ్రాహ్మణ సేవాసమితి సంఘం**



( ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గారి 26వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఆధ్వర్యంలో మోహన్ నగర్ లో ఘనంగా నివాళులు అర్పించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసిన దుద్దిల్ల శ్రీపాదరావు గారి 26వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి కోపరేటివ్ జిల్లా చైర్మన్ గా సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా అనేకమైన ఉన్నతమైన పదవులను నిర్వర్తించారు. నిరంతరం ప్రజల మనిషిగా ఉంటూ ప్రతినిత్యం పేద బడుగు బలహీన వర్గాల మధ్య లో తిరుగుతూ మా పంతులు మా మనిషి అని జనంలో పేరు తెచ్చుకున్న మహానుభావుడు అని పోచంపల్లి రమణారావు కొనియాడారు. తండ్రికి తగ్గతనయుడిగా వారి కుమారులు ప్రస్తుత ఐటీ అండ్ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రిగా కొనసాగుతున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర పురోగతి కొరకు పాటుపడుతున్న నాయకులు అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణసేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవులపల్లి బాలచందర్ శర్మ తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొని శ్రీపాద రావు గారి గురించి వారు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో గూడా రాజేశ్వరరావు ఎన్ రఘు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, బ్రాహ్మణ నాయకులు పాల్గొని శ్రీపాద రావు గారి సేవలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవల గురించివాటిని స్మరించుకొని వారికి నివాళులు అర్పించారు.

# నేడు కంభంకు విశ్రాంత అదనపు డిజిపి డా."కె" బాబురావు రాక..?

- ప్రజాస్వామ్య పునర్నిర్మాణం మాజీ ఐఏఎస్ "సామ్యూల్ ఆనంద్ కుమార్ ...
- డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ దృక్పథం పై విశ్రాంత యస్ ఐ డా"కె" రాజశిఖామణి
- పిఏఎఫ్ ఆధ్వర్యంలో డా " భీమ్ రావు అంబేద్కర్ జయంతి..?
- ముక్కలవుతున్న భారతదేశం డా " పులుగుజ్జు సురేష్
- సభ అధ్యక్షులుగా పి.ఎ.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్...
- ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే పిఎఫ్ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కంచర్ల నాగేశ్వరరావుగౌడ్

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్) : నీలగిరి వార్త

డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ అసాధారణ వ్యక్తి.వ్యక్తి అనడం కంటే ఆయనను ఒక శక్తిగా చెప్పుకోవచ్చు.ఎందుకంటే ఆయన భారత దేశపు న్యాయవేత్త..ఆర్థికవేత్త..సంఘ సంస్కర్త.. రాజకీయవేత్త.. అన్నింటికి మించి భారత రాజ్యాంగ రూపకర్త. అంతటి మహనీయుడి 134వ జయంతి వేడుకలను ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో గల కంభం మండల కేంద్రంలోని "ఉదయగిరి బృందావనం గార్డెన్ "లో ఉదయం 10 గంటలకు నేడే ఘనంగా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ నేతృత్వం లో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ " కె బాబురావు " ,విశ్రాంత ఐఏఎస్ " సామ్యూల్ ఆనంద్ కుమార్ " , విశ్రాంత జిల్లా ఎస్పీ " డాక్టర్ కె రాజశిఖామణి ",మరియు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, పిఏఎఫ్ వ్యవస్థాపకులు,బిర్సాముండా జాతీయ అవార్డు గ్రహీత డా " పులుగుజ్జు సురేష్ లు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కంభం పట్టణంలో గల కందులాపురం సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ అనంతరం,పీపుల్స్ యాక్షన్ ఫోరం కమిటీ సభ్యులందరితో కలిసి ర్యాలీగా బయలుదేరి ఉదయగిరి బృందావనం గార్డెన్ సభ ప్రాంగణానికి చేరుకొని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రముఖ మేధావులు,ప్రముఖ ఉద్యమ నాయకులు, పాత్రికేయులు,విద్యార్థి సంఘం నేతలు తదితరులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా పిఏఎఫ్ పిలుపునివ్వడం జరిగింది.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సైన్స్ గ్రూప్
- 2005 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న 2005 2007 ఇంటర్మీడియట్ బ్యాచ్
- ఒకే వేదికపై ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ 2005 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కొండ మల్లెపల్లిలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కళాశాల విద్యను అభ్యసిస్తూ నేడు ఉన్నత స్థాయికి వెళ్లిన వివిధ హోదాలలో స్థిరపడిన విద్యార్థులు ఆనాటి కళాశాల తరగతి గది అధ్యాపకుల బోధనలు గుర్తుకు తెచ్చుకున్నారు. రెండు సంవత్సరాలు సైన్స్ గ్రూపులో విద్యను అభ్యసించి నేడు ప్రయోజకులుగా స్థిరపడినామని అందుకు కళాశాల రుణం తీర్చుకోలేమని అధ్యాపకుల గురు బోధన తమను మంచి జీవితాల వైపు నడిపించిందని వారు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి పాఠశాల కళాశాల జీవితాన్ని మలుపు తిప్పుతుందని తాము సైతం ఉన్నత స్థితికి వెళ్లడానికి ఎంతో దోహద పడిందని తెలిపారు. ఆనాటి స్నేహితులమంతా ఎక్కడెక్కడో స్థిరపడిన ఈరోజు కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు అధ్యాపకులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ జి. ముత్తయ్య, శంకర్ గౌడ్ ,కె. ముత్యం రెడ్డి, ఇదయ్య ,వై లక్ష్మయ్య ,డి. శ్రీనివాస్ యాదవ్, ఎం. యాదగిరి, దిలీప్ యాదవ్, కె. నాగేష్ యాదవ్, దామోదర్ రెడ్డి, లతోపాటు విద్యార్థులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ముంత మల్లేష్ యాదవ్,యాదగిరి, శంకర్ , శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, దిలీప్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎస్పిఆర్ కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు సైతం గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వాస శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని హై స్కూల్ చదువులకు వెళుతున్న విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై దిశ నిర్దేశం చేశారు. వారు ఉన్నత విద్యలో కూడా మంచిగా రాణించాలని గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ చెన్నూరి లింగం మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు పాఠశాలలో జరిగిన కార్యక్రమాలను భవిష్యత్తులో ఉన్నత స్థితికి వెళ్లినప్పటికీ గత ప్రాథమిక విద్యలో పొందిన ఆనంద అనుభూతులను జీవితాంతం గుర్తుంచుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. హై స్కూల్ కు వెళుతున్న విద్యార్థుల ఉన్నతి కోసం తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు సైతం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారుల పాటలు, ఆటలు మాటలతో అలరించారు. తల్లిదండ్రులు సైతం చిన్నారుల గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హై స్కూలుకు వెళుతున్న చిన్నారులను పాఠశాల అనంతరం ప్రత్యేక శ్రద్ధతో సమయాన్ని కేటాయిస్తామని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు పాఠశాలకు అభినందన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత టీచర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతి రోజున భూభారతి రెవెన్యూ చట్టం అమలు...?

కూకట్ పల్లి ఏప్రిల్ 13 నీలగిరి వార్త

ధరణి పోర్టల్ స్థానంలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం ఈనెల 14న ప్రజలకు అంకితం చేయనుంది. అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం5 గంటలకు శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి భూభారతిని ఆవిష్కరించనున్నారు.

తద్వారా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ స్థానంలో భూభారతిని తీసుకొచ్చింది. ఎన్నికల హామీ అమలులో భాగంగా ధరణి స్థానంలో భూభారతి పేరుతో రెవెన్యూ చట్టం- 2025 చట్టాన్ని తీసుకొచ్చింది.

మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి అంటూ నాలుగు అంచల్లో ధరణి పోర్టల్‌కు చెందిన సమస్యల పరిష్కారానికి అవకాశం ఇచ్చింది. ఫలితంగా సాధా బైనామాలు మినహా ధరణి సమస్యలు దాదాపు సమసిపోయాయని అధికారులు చెబుతున్నారు.

సాఫ్ట్‌వేర్ మార్చేందుకే 4 నెలలు : అయితే గత డిసెంబర్



నెలలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాఫ్ట్‌వేర్ మార్చేందుకు దాదాపు నాలుగు నెలలు పట్టినట్లు అధికారులు చెబుతున్నారు. చట్టం అమలుకు అవసర మైన నిబంధనలు కూడా రూపకల్పన కావడంతో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చేందు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈనెల 14 సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభా రతిని ప్రజలకు అంకితం చేస్తారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొ స్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి చెప్పారు.

# సర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 13:
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం సర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఆదివారం రోజు హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని సర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటు లో ఉండేలా చూసుకోవాలని, లేబర్ రూమ్ లో సదుపాయా లు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు.
తనిఖీలో కలెక్టర్ వెంట , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ నాగరాజు మృతి

కూకట్ పల్లి ఏప్రిల్ 13 నీలగిరి వార్త
సీనియర్ జర్నలిస్ట్ వై నాగరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ శనివారం ఆసుపత్రిలో కన్ను మూశారు. నాగరాజుకు భార్య ఒక కూతురు ఉంది. 1990 ఆంధ్రజ్యోతిలో కూకట్ పల్లి నియోజకవర్గ రిపోర్టర్ గా పని చేశారు. చాలా తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందారు. ఆ తరువాత వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేస్తూ ప్రజా సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగారు. కానీ నాగరాజును అనారోగ్య సమస్య వేధిస్తూ వచ్చింది. నాగరాజు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పత్రికా రంగంలో నాగరాజు సేవలు చాలా గొప్పవని పేదల సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగిన నాగరాజు మృతి చెందడం చాలా బాధగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజు కుటుంబానికి జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారి కుటుంబానికి అధికార పార్టీకి చెందిన నాయకులు అండగా ఉండాలని వారు కోరారు.

# కంచర్ల బాలకిషన్ గుప్తా తమ్ముని కుమార్తె వివాహ వేడుకలు

### ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత

### మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
ఆర్యవైశ్య మహాసభ రామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా తమ్ముని కుమార్తె కంచర్ల రసజ్ఞ వివాహానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ,కొక్కండ రవీందర్ ,అతిమాముల రమేష్, మానస రాజేందర్ , జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గంప ప్రసాద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా , కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా, పి ర్ ఓ వలపి శెట్టి భాస్కర్ గుప్తా మొదలైన నాయకులు పాల్గొనడం జరిగింది.

# వెంచర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఆలేరు పట్టణంలో ఆదివారం రోజున విజయ వారాహి ఇన్ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ ఆలేరు పట్టణానికి అతి చేరువలో సరికొత్త హంగులతో ఈ వెంచర్ ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. నమ్మకమైన సేవలు విలువైన ప్లాట్లను ఈ సంస్థ కస్టమర్లకు అందిస్తుందని అన్నారు. ఈ సంస్థకు ఎల్లప్పుడూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటాయని అంజయ్య స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దోర్నాల సాంబిరెడ్డి,డాక్టర్ సుబ్రహ్మణ్యం,సుధీర్ మూర్తి, గోపాల్, రామాంజనేయులు,ప్రేమ్ కుమార్,మార్కెటింగ్ సిబ్బంది,కస్టమర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టలాదివారం ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులు

నీలగిరి వార్త / ఏప్రిల్ 13/నల్గొండ జిల్లా ప్రతినిది :శంకర్
ప్రపంచ మానవాళి పాపపరిహారార్థం కోసం ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో తన రక్తాన్ని చిందించి తిరిగి మూడవరోజు పునరుద్దానుడైనాడని పాస్టర్ రెవ. కొమ్ము హోసన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలతో కలిసి సంఘ పెద్దలు, సంఘస్తులు ఈత మట్టలు చేత పట్టుకొని ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ హోసన్న మాట్లాడుతూ నాడు ఏసుక్రీస్తు ప్రభువు వారు సిలువ వేయటానికి ముందుగా ఎరుషలేం పట్టణంలో ఆ ప్రాంత ప్రజలు గాడిదపై ఏసుక్రీస్తు వారు ఊరేగింపుగా బయలుదేరి వెళుచుండగా ఖర్జూరపు మట్టలతో జయ జయ ధ్వానాలు చేయుచు ఊరేగింపుగా అందరూ కలిసి ఉత్సవాలు జరుపుకున్నారని, దానికి నిదర్శనంగా ప్రతి ఏటా ఈత మట్టలతో క్రైస్తవ సోదరులు ప్రభువును స్తుతిస్తూ ర్యాలీగా బయలుదేరి క్రీస్తు సువార్తను ప్రకటిస్తూ రావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమతో పాటు తమ పొరుగు వారిని ప్రేమించాలని ఒకరి పట్ల ఒకరు



సహోదర భావం కలిగి ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సెంటియాడి బాప్టి చర్చ్ సంఘ అధ్యక్షులు చెట్టిపల్లి శామ్యూల్ జాన్సన్, కార్యదర్శి దైద సాల్మన్ రాజ్, కోశాధికారి పుట్టల నతానియల్, ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పుట్టల ఇమ్మానుయేల్, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్, వైస్ సూపరిండెంట్ బొంగర్ల సమాధానం రాజ్, ఆడిటర్ అశోక్ కుమార్, సండే స్కూల్ టీచర్స్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవ గోడ ప్రతులను మరియు కరపత్రాలను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (ఇంచార్జ్) వినోద్ కుమార్ తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తూ అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఎలా అరికట్టాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందని, ఎండాకాలంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ముఖ్యంగా వంటగదిలో మరియు కరెంటు లూస్ కనెక్షన్ల ద్వారా ఎక్కువగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు ఎప్పుడు అప్రమత్తతో ఉండాలని, నివారణ చర్యలను తెలుసుకోవాలని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి లేదా ఎమర్జెన్సీ నంబర్ కి కాల్ చేసి తెల



పాలని, వారం రోజుల పాటు జరిగే అవగాహన కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఇచ్చే సలహాలు సూచనలను ప్రజలందరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నీలకంఠం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రాజన్న ఆలయంలో రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించు కొన్న పిదప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీ



ర్వదించారు ఇచ్చారు ఆలయ ఈఈ రాజేష్ ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డు ప్రసాదం అందజేశారు. ఇక్కడ వరినర్సయ్యఆలయసిబ్బందిపూజారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:13 ఏప్రిల్

కామారెడ్డి పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా తమ్ముని కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా, ఈ సందర్భంగా సుజాత గుప్తాను వివాహ వేడుకలో పాల్గొని ఘనంగా సన్మానం చేసిన కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గంప ప్రసాద్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాళ్ళిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా, పట్టణ పిఆర్ఓ భాస్కర్ గుప్తా



పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీల ఆధ్వర్యంలో బొంకూరి వంశీ జన్మదిన వేడుక





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:
ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన మహానగరంలో (ఎం ఎన్ న్యూస్ హుస్నాబాద్ ప్రతినిధి) ఎల్కతుర్తి మండల రిపోర్టర్ బొంకూరి వంశీ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని అన్ని రాజకీయ పార్టీల కు సంబంధించిన మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువా కప్పి కేక్ కట్టింగ్ చేసినారు అనంతరం 33వ సంవత్సరంలో అడుగుపెడుతున్న బొంకూరి వంశీకి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు తన కలంతో నియోజకవర్గస్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సుకినే సంతాజీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా గొర్రె మహేందర్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు కాంగ్రెస్ తంగళ్ళపల్లి రమేష్ బోనగిరి కుమార స్వామి(న్యాయవాది) బిఆర్ ఎస్ పార్టీ ఇందిరానగర్ గ్రామ అధ్యక్షుడు అంబాల రాజ్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బొంకూరి కార్తీక్ చల్లూరి వేణు సందేల నరేష్ మిత్రులు మైస ప్రశాంత్ చిలుముల వినోద్ బొంకూరి క్రాంతి కుమార్ చుంచు రాకేష్ చిలుముల ప్రమోద్ తరుణ్ చరణ్ శ్రీధర్ చందు అరుణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే ఎక్కడలేని ఆదర్శ దంపతులు పూలే దంపతులు ప్రొఫెసర్ కంచ ఐలయ్య



కూకట్ పల్లి ఏప్రిల్ 13 నీలగిరి వార్త
ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో శనివారం రోజున పులే దంపతుల విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతోమంది ఆదర్శ దంపతుల చరిత్ర నేను చదివానని నెహ్రూ చరిత్ర చదివానని సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్ర చదివానని కానీ పూలే దంపతుల చరిత్ర చదివాక పెళ్లి చేసుకోకూడదు అని నిర్ణయించుకున్నానని ఆయన అన్నారు. కుల మత వర్గాలకు అతీతంగా పోరాడిన గొప్ప ఆదర్శ దంపతులనీ ఆయన కొనియాడారు. ప్రపంచంలోనే అటువంటి ఆదర్శ దంపతులు లేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్లా పెంచికలపేట కేశవాపూర్ గ్రామాల ప్రజలతో పాటు పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి మేడ ప్రవీణ్ విమలక్క మచ్చ దేవేందర్ మాజీ సర్పంచ్ ఆర్షం బలరాం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి చర్చలకు సిద్ధం కావడం మావోయిస్టుల పరిణతికి గుర్తు...

నీలగిరి వార్త ప్రత్యేక కథనం
ఏప్రిల్ 13 చనిపోయేది ఎవరైతేనేమి, ముందుకే పోవాలని ఇరు పక్షాలూ అనుకొనే యుద్ధాలు కొన్ని ఉంటాయి. వాటిలో ఎవరి ప్రయోజనాలు వాళ్లకు ఉంటాయి. కానీ దురాక్రమణకు, స్వీయ సంరక్షణకు మధ్య సాగే యుద్ధాలు చాలా భిన్నమైనవి. దీనికి ఆధునిక చరిత్రలో ఎన్ని ఉదాహరణలైనా చూపవచ్చు. గాజా స్వీయ రక్షణ కోసం ఎప్పటి నుంచో యుద్ధంలో ఉన్నది. ఉక్రెయిన్ కూడా అట్లా బలవంతంగా యుద్ధంలోకి ఈడ్వ బడిరది. వీటితో పోల్చితే చాలా తేడాలు ఉండవచ్చుగాని, మధ్య భారతదేశంలో జరుగుతున్న యుద్ధం కూడా దురాక్రమణకు, స్వీయ సంరక్షణకు మధ్య సాగుతున్నదే. దేశం సరిహద్దుల మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో భారత ప్రభుత్వానికి సాధారణ ప్రజలే లక్ష్యం. బైటికి మాత్రం మావోయిస్టులతో తలపడుతున్నానని అంటోంది. కానీ మరణిస్తున్నవాళ్లలో మూ డొంతుల మంది సాధారణ ప్రజలనిమావోయిస్టులే చెబుతున్నారు.
మధ్య భారతదేశంలోని సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి భారత ప్రభుత్వం ఈ యుద్ధానికి దిగింది. ఆ ప్రాంతాల్లోని ఆదివాసులను నిర్మూలించి, ఆదివాసీ రహిత భారత్‌గా మార్చడానికి చేస్తున్న ఈ యుద్ధమిది. దీనికి దశాబ్దాల చరిత్ర ఉన్నప్పటికీ 2004 జనవరి నుంచి ఈ యుద్ధం పేరు ఆపరేషన్ కగార్. ఇందులో ఇప్పటికి 400 మంది చనిపోయారు.
మన దేశంలోనేగాక, ప్రపంచ దేశాల్లో కూడా ఈ మానవ హననం మీద వ్యతిరేకత వినిపిస్తోంది. భారతదేశంలో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన యుఎన్‌లో కూడా చర్చనీయాంశమైంది. కగార్ మొదలైనప్పటి నుంచి ఈ హత్యాకాండ ఆగాలనే ప్రజాస్వామిక ఆందోళనలకు కొనసాగింపుగా హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఏర్పడిరది. 'భారత ప్రభుత్వం, మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు సిద్ధం కావాల'ని ఈ కమిటీ ప్రతిపాదించింది. ఈ యుద్ధంలో సాధారణ ప్రజల ప్రాణాలు పోవడానికి వీల్లేదనే మానవీయ ఆకాంక్షతో మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధపడిరది. ఈ మేరకు గత నెల 28న ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది మానవ ప్రాణం పట్ల మావోయిస్టుల వైఖరిని తెలియజేస్తోంది. ఒకటిన్నర పేజీల ఈ ప్రకటన అంతా సాధారణ ప్రజల ప్రయోజనాల చుట్టూ తిరిగింది. తమ పార్టీ నాయకుల, కార్యకర్తల మరణాలకంటే ఆదివాసుల ప్రాణాలకే వాళ్లు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.
నిజానికి మావోయిస్టుపార్టీ శాంతి చర్చలకు సిద్ధం కావడం ఇది మొదలు కాదు. 2002లో, 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాంతి చర్చలు ఒక దశ దాకా జరిగి విఫలమయ్యాయి. ఆ తర్వాత కూడా పశ్చిమ బెంగాల్‌లో మమతాబెనర్జీ అధికారంలో ఉన్నప్పుడు శాంతి చర్చల ప్రస్తావన వచ్చినప్పుడు మావోయిస్టు పార్టీ సానుకూలంగా స్పందించింది. 2023 డిసెంబర్‌లో చత్తీస్‌ఘడ్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వమే శాంతి చర్చల ప్రతిపాదన పదేపదే తీసుకొచ్చింది. దానికి రెండుసార్లు మావోయిస్టుపార్టీ దండకారణ్య కమిటీ తన సంసిద్ధత తెలియజేసింది. ప్రభుత్వమే శాంతి చర్చలకు సిద్ధమైంది కాబట్టి, సానుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని, దీని కోసం కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలను బ్యారెక్‌లకే పరిమితం చేయాలని, కొత్త సైనిక క్యాంపులు ఏర్పాటు చేయరాదని సూచించింది. అయినా ప్రభుత్వం ఒకడుగు కూడా ముందుకు వేయలేదు. ఒక పక్క శాంతి చర్చలు అంటూనే ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది.
ఇప్పుడు మళ్లీ హైదరాబాదులో ఏర్పడ్డ శాంతి చర్చల కమిటీ పౌర సమాజం వైపు నుంచి శాంతి చర్చల ప్రతిపాదన చేసింది. ఈ యుద్ధం కనీసం దేశంలోని ఆరు రాష్ట్రాల పరిధిలో జరుగుతున్నందు వల్ల ఈసారి మావోయిస్టుపార్టీ కేంద్ర కమిటీయే స్పందించింది. సాయుధ పోరాటం వల్లేనేగాక అనేక ఇతర ప్రక్రియల వల్ల ప్రజా ప్రయోజనాలు నెరవేరుతాయనే ప్రజాస్వామిక దృక్పథం ఉండటమే దీనికి కారణం. శాంతి చర్చలతో తమ ఉద్యమానికి జరిగే లాభనష్టాల నిమిత్తం లేకుండా విప్లవాన్ని, శాంతిని ప్రజలు కేంద్రంగా ఆలోచించడం వల్ల గత ముప్పై ఏళ్లలో ఎప్పుడు శాంతి ప్రతిపాదన వచ్చినా సానుకూల నిర్ణయం తీసుకున్నారు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చర్చల వల్ల మావోయిస్టులు నష్టపోయారనే అభిప్రాయం ఒకటి ఉంది. ఆ విశ్లేషణ ఎట్లా ఉన్నా శాంతి చర్చలకు మావోయిస్టుపార్టీ బలాబలాలతో, సొంత ప్రయోజనాలతో సంబంధం లేదు. తీవ్రమైన యుద్ధం మధ్యలో చిక్కుకొని కూడా ప్రజల ప్రయోజనాల కోసం శాంతి చర్చలకు సిద్ధమని చెప్పడం వాళ్ల రాజకీయ పరిణతిని సూచిస్తోంది. లక్షలాది బలగాలు, వందలాది సైనిక క్యాంపుల మధ్య ఆదివాసుల జీవితానికి భద్రత లేకుండా పోయింది కాబట్టి, గతంలో చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ముందు దండకారణ్య కమిటీ పెట్టిన ప్రతిపాదనలనే ఇప్పుడు ఆ పార్టీ కేంద్ర కమిటీ పెట్టింది. ఈ విడత శాంతి చర్చల ప్రస్తావనకు ఇంత నేపథ్యం ఉన్నది.
అయితే ఈ మారణకాండ ఒక్క చత్తీస్‌ఘడ్‌లోనే జరగడం లేదు. అక్కడ తీవ్రంగా ఉన్నప్పటికీ మహారాష్ట్ర గడ్చిరోలి. ఒడిషా, జార్ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కగార్ యుద్ధం నడుస్తున్నది. అందువల్ల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సహా, కేంద్రం ముందు శాంతి చర్చలకు తమ సమ్మతిని మావోయిస్టులు తెలియజేశారు. 'మధ్య, తూర్పు భారత దేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతులపై జరుగుతున్న కగార్ యుద్ధాన్ని నిలిపివేయాల'ని మావోయిస్టులు డిమాండ్ చేశారు.
కాబట్టి ఇది మావోయిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య తలెత్తిన సమస్య కాదు. మధ్య, తూర్పు భారతదేశంలోని ఆదివాసీ, పీడిత ప్రజలకు%-% ప్రభుత్వానికి మధ్య నడుస్తున్న సంఘర్షణ. ఆ ప్రాంతాల్లోని సహజ సంపదలకు అక్కడున్న ఆదివాసీ ప్రజలు సంరక్షకులు. తరతరాల వాళ్ల అస్తిత్వానికి, స్వయం పాలనలోని రాజకీయ, సాంస్కృతిక జీవన విధానానికి భారత రాజ్యాంగం గుర్తింపును ఇచ్చింది. చట్టబద్ధమైన రక్షణ కల్పించింది. ప్రభుత్వం దీన్నంతా ఉల్లంఘించి ఆదివాసీ ప్రాంతాల కార్పొరేటీకరణకు పాల్పడుతోంది. దీనికి అభివృద్ధి అనే పేరు పెట్టింది. దీన్ని ఆదివాసులు అంగీకరించడం లేదు. ప్రభుత్వ అభివృద్ధి నమూనా వల్ల తలెత్తిన ఈ యుద్ధం ఆదివాసులను బలి తీసుకుంటోంది. దీన్ని ఆపడానికి శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనలను మావోయిస్టులు గౌరవించారు. 'ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే' అని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ యుద్ధంలో భారత ప్రభుత్వం తన అజమాయిషీలో ఉండే సైనిక బలగాలేగాక ఆదివాసీ యువతను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకొని, వారి చేతనే ఆదివాసులను హత్య చేయిస్తున్నారని కూడా మావోయిస్టులు తమ ప్రకటనలో అన్నారు. అట్లాగే గత ఏడాది నుంచి వందల మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రభుత్వం చెబుతోంది. అంటే ఒక రకమైన అంతర్యుద్ధ వాతావరణం అక్కడ నెలకొని ఉన్నది. ఏ రకంగా చూసినా ఇది ప్రజల ఉనికిని పూర్తిగా దెబ్బతీస్తుంది.
ఈ పరిస్థితుల్లో మావోయిస్టులు కేవలం ఆదివాసీల గురించేగాక గైరాదివాసీల ప్రయోజనాల గురించి కూడా ఆలోచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తే ఈ అన్ని సమూహాల మౌలిక సమస్యలను ముందుకు తీసుకొస్తారు. పాలకుల అభివృద్ధి నమూనా వల్ల తలెత్తిన ఈ హత్యాకాండ ఆగాలని కోరుకుంటున్నారు కాబట్టి వాళ్లు దాన్ని కేవలం రాజకీయార్థిక విషయంగానే చూడ్డం లేదు. ఇదే వైఖరిని కేంద్ర హోం మంత్రి కూడా అన్నాడు. మావోయిస్టులు ఆయుధాలు వదిలేస్తే ఇక చర్చలు జరగాల్సిన పనే ఉండదు. శాంతి చర్చలకు మావోయిస్టులు సూత్రబద్ధ, నిర్మాణాత్మక ప్రతిపాదనలు సూచిస్తే, ప్రభుత్వం మాత్రం చర్చలు జరగనవసరం లేని కండీషన్ పెట్టింది. ఈ అసంబద్ధతను ప్రజాస్వామికవాదులు గుర్తించాలి. చర్చనీయాంశం చేయాలి. మావోయిస్టు విధానాలపట్ల ఎవరికి ఏ వైఖరి ఉన్నా శాంతి చర్చలపట్ల అందరూ అంగీకరించగల విధానాన్ని మావోయిస్టులు ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించేలా ప్రజాస్వామికశక్తులు కృషి చేయాల్సి ఉన్నది. ఈ పని కూడా మావోయిస్టుల కోసం కాదు. వాళ్లూ కోరుకుంటున్న ప్రజల ప్రయోజనాల కోసం.అని చెప్పుకోవచ్చు.

## యూనియన్ సభ్యుడు కొమరేష్‌కు ఆర్థిక సాయం

**వేములవాడ పట్టణ బైక్ కన్సల్టెంట్ అధ్యక్షులు ఆడెపు మల్లేశం**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో టూ వీలర్ యూనియన్ కన్సల్టెంట్ సభ్యుడైన కొమరేష్ కు ఇటీవల జరిగిన కరెంట్ షాక్ తగలడం వలన గాయాలైనవి కావున ఆటో కన్సల్టెంట్ యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన వేములవాడ పట్టణ బైక్ కన్సల్టెంట్ అధ్యక్షులు ఆడెపు మల్లేశం ప్రధాన కార్యదర్శి కోడం కనకయ్య ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కోశాధికారి గూడూరు నరేష్ గౌరవ అధ్యక్షులు కొత్త అనిల్ మాజీ అధ్యక్షులు కోడం శ్రీనివాస్ మరియు యూనియన్ సభ్యులు చిందం భగవాన్ అల్లాడి మారుతి భైరవ గణేష్ తాటికొండ గణేష్ వాసం భూమేష్ వాసం శ్రీనివాస్ బత్తుల నాగరాజు మహేష్ కోడం నెహ్రూ తాటికొండ అనిల్ బిల్లా కృష్ణ కోడం గాంధీ తాటికొండ సురేష్ సంజీవ్ , సభ్యులందరూ పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం కాయం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా 13వ వార్డ్ టెక్రియాల్ లో కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. 191 బూత్ అధ్యక్షులు ముదాము హరీష్ చే జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఉప్పునూతల మురళీధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకువెళ్లేందుకు విస్తత ప్రచారాలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తర్వాత పెద్దమ్మ గుడి ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం చెప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 192 బూత్ అధ్యక్షులు ఒడెం నరేష్,కామారెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీధి నరేష్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రావు, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు గడ్డమీధి రాజు, ఓబీసీ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు మల్లుపేట రమేష్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు ప్రదీప్, బీజేవైఎం పట్టణ కార్యవర్గ సభ్యులు సతీష్, వేణు,సీనియర్ నాయకులు, ఒడ్డెం రమేష్, దూలం సంజీవులు, గడ్డమీధి సత్యనారాయణ, గడ్డమీది స్వామి,సాయి చరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా రథోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రామారెడ్డి మండల కేంద్రంలో సీతారామ-శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం 5 గంటలకు దేవతామూర్తుల విగ్రహాలను రెండు రథాలపై ఊరేగించారు. యువకులు, గ్రామస్థులు రథాలను స్వయంగా లాగి భక్తిని చాటుకున్నారు.ఇళ్ల వద్దకు రథం రాగానే మహిళలు నీళ్లు పోసి ఉత్సవమూర్తులకు మంగళ హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరు బాగయ్య

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-



భారతదేశ ప్రజలకు 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు. అన్ని వర్గాల కులాల ఆశాజ్యోతి ఆయన చేసిన సేవలు పోరాటాల వల్లనే ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ వాళ్లకు ఆయన ప్రాణం త్యాగం చేసి అన్ని ఫలాలు తెచ్చి పెట్టిన ఘనత జోహార్ జోహార్ బాబాసాహెబ్ అంబేద్కర్ జోహార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు అన్ని ఫలాలు బాబాసాహెబ్ అంబేద్కర్ అని. ప్రతి ఒక్క విద్యార్థి అయినంత మేధావులు కావాలని కోరుతున్న ఆరు బాగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వల్ల ఐక్యత వర్ధిల్లాలి అని అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి పట్టణంలోని 33 వ వార్డులో గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా వార్డు సమావేశం నిర్వహించి, కాలని వాసులకు కరపత్రాలు ఇచ్చి బీజేపీ సాధించిన విజయాలు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ సంస్థాగత కార్యక్రమాలలో భాగంగా దేశంలోని అన్ని గ్రామాలు, పట్టణంలోని వార్డులలో గావ్ చలో - బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, పార్టీ గత 45 సంవత్సరాలలో సాధించిన విజయాలు, భవిష్యత్తులో సాధించాలని పెట్టుకున్న లక్ష్యాలు ప్రతి కార్యకర్త తో పాటు ప్రజలకు కూడా వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. బీజేపీ పార్టీ, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకు పోతుందని, విప్లవాత్మక సంస్కరణలు, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం, భవిష్యత్తు ప్రణాళిక లు ఇలా అన్ని రంగాలలో సమతూకంగా భారత్ ముందుకి వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు సంతోష్, వేణు, రాజేష్, భరత్ , సాయి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ యూజే(ఐ)జాతీయ అధ్యక్షులుగా శివాజీ సర్కార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




ఎన్యుజే(ఐ)జాతీయ అధ్యక్షులుగా ఢిల్లీకి చెందిన శివాజీ సర్కార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ యూ జె (ఐ)ఎన్నికల అధికారి ఉప్పల లక్ష్మణ్ ప్రకటించారు. హైదరాబాద్ లోని మాస్కాన్ ఉర్దూ ఆడిటోరియంలో ఆదివారం టిజెఎ ఆధ్వర్యంలో ఎన్యూజే(ఐ) రెండు రోజుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా ప్రణబ్ కుమార్ (ఢిల్లీ) ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ (తెలంగాణ) సవిత కులకర్ణి(మహారాష్ట్ర), సంజయ్ రాయ్ (పంజాబ్), సెక్రెటరీ జనరల్ రవి మీనాక్షి సుందరం (తమిళనాడు) కోశాధికారిగా సాదురామ్ శర్మ(ఢిల్లీ), కార్యదర్శులుగా నీరజ అధికారి(హర్యానా ), బియస్ ఎస్. శశి(ఆంధ్రప్రదేశ్ ), గోలేష్ స్వామి (లక్నో), ధరమ్ పాల్ (హర్యానా), కార్యవర్గ సభ్యులుగా దయ గోపాలన్ (తమిళనాడు), జీ. శివ ప్రసాద్(ఆంధ్రప్రదేశ్), జహిద్ అలీ (ఉత్తర[illegible]ండ్), అశోక్ ఓఝు (యుపి), ప్రీతి చౌహన్(ఢిల్లీ), హాజీ నూరోద్దీన్(అలిగ్ర), స్నేహ మదూర్(ఉత్తర్ ప్రదేశ్), కృషన్ భగవాన్ గుప్తా(యుపి ), రాకేష్ చంద్ర (యుపి ), ఎస్. భానుప్రకాష్(ఆంధ్రప్రదేశ్ ), ఎ. రవీంద్ర బాబు (ఆంధ్రప్రదేశ్ ), ఆర్ వీ. సూర్యనారాయణరెడ్డి(ఆంధ్రప్రదేశ్ ), మోహన్ యాదవ్ (తెలంగాణ), టిప్పు వర్ధన్ (కర్ణాటక), సంపత్ (తెలంగాణ), కెవి. రమణారావు(తెలంగాణ), డి.రాజలింగం(తెలంగాణ), అమిత్ నెహర(హర్యానా), శివకుమార్ సరస(హర్యానా), బీ. రమణ కుమార్(చెన్నై) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించాగా, సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నూతన కార్యవర్గానికి పేరు పేరు చదువుతూ శుభాకాంక్షలు చెప్పారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు రెడీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



యాసంగి వరి కోతల వెంటనే ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో యంత్రాంగం రంగంలోకి దిగింది. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసి, క్షేత్రస్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్న ఆదేశాల మేరకు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి వారి గ్రామాల్లోనే అవసరమైతే ఒక్కో గ్రామంలో ఒకటి నుంచి మూడు చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లాలో యాసంగిలో సుమారు 26 వేల ఎకరాల్లో వరి పంట సాగు అయినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ సందర్భంగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. రైతులు కొంత ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకున్నా మిగతా 5.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు వేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కోసం 446 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే సగానికి పైగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక మరి కొన్ని కేంద్రాలు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత యేడు కంటే ఈసారి అధికారులు మహిళలకు 41 శాతం కొనుగోలు కేంద్రాలను అధికంగా కేటాయించారు. మొత్తం 446 కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 156 కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించి వారికి అప్పగించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు షురూ... జిల్లాలో ఇప్పటికే ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు ఏర్పాట్లు షురూ చేశారు. కేంద్రాలను ట్రాక్టర్ల సహాయంతో శుభ్రం చేసి నీడ వసతి కల్పించేందుకు టెంట్లు, తాగునీటి వసతి తదితర ఏర్పాట్లు చేశారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలకు అవగాహన... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే ఇన్చార్జీలకు, అధికారులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఎలాంటి ప్రమాణాలు పాటించాలి, తేమ శాతం ఎలా చూడాలి, ధాన్యం ఎలా తూకం వేయాలి...తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్ళు.. జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లోనీ పలు గ్రామాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాగా కామారెడ్డి నియోజకవర్గంలో మాత్రం మరో రెండు మూడు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు... కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన 24 గంటల్లోగా రైతుల ఖాతాల్లో సంబంధిత డబ్బులు వేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ధాన్యం లారీల్లో లోడ్ కాగానే ట్రక్ షీట్ ఎంట్రీ చేసి తూకం లెక్క సరి పోగానే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాల్లో సంబంధిత డబ్బులను 24 గంటల్లోగా జమ చేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, నిర్వాహకులు, సంబంధిత అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు అధికారులు విజిట్ చేయాలి... కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం బస్తాల్లో నింపిన తర్వాత వెంటనే లారీల్లో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. లారీలు రైస్ మిల్లులకు చేరుకోగానే వెనువెంటనే ఖాళీ చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా ఆలస్యం జరిగినా చర్యలు తప్పవని ఇప్పటికే అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోధంకై అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుక వెల్లెదెప్పుడు ప్రధానిని కలిసేదెప్పుడు..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయందే బిల్లుల ఆమోదం అసాధ్యం**

**పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**



అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం..

బీసీలకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వేరు వేరుగా ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు పార్లమెంట్లో చట్టపరంగా శాస్త్రీయంగా సంపూర్ణంగా ఆమోదం పొందుటకు మరియు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని అం దుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధానిని మరియు వివిధ రాజకీయ పార్టీల నేతలను పార్లమెంట్ సభ్యులను కల్పించి వారిని మెప్పించి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందుటకు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల అమొదంకై రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అఖిలపక్ష కమిటీని డిల్లీకి తీసుకవెళ్ళి పార్లమెంట్లో చట్టబద్ధంగా బీసీ బిల్లులు ఆమోదం పొందే వరకు ఢిల్లీలోనే మకాం వేసి బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా సాధించాలని రాష్ట్ర ముఖ్య మంత్రిని నరేందర్ కోరారు అసెంబ్లీ తీర్మానంతో రాష్ట్ర గవర్నర్ల ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర పతి వద్ద గాని కేంద్ర ప్రభుత్వం వద్ద గాని పెం డింగ్లో ఉంచుకో రాధని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు నివ్వడం పట్ల పొలాస నరేందర్ హర్షం ప్రక టించారు. 42 శాతం బీసీ రి జ ర్వే ష న్ల బిల్లులు ఉ భ య స భ ల తీ ర్మా న ం తో గ వ ర్న ర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు లేని పోని కొరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా రాష్ట్రపతి గారిచే, కేంద్ర ప్రభుత్వంచే చట్టబద్ధంగా ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందడంలో కొన్ని రాజకీయపార్టీల నేతలు బిన్న అభిప్రాయాలతో ఉన్నారని,బిల్లులు ఆమోదం పొందకుండా కొన్ని కుట్రలు జరుపుటకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తుందని బీసీ రిజర్వేషన్ల అమలులో ఎన్ని ఆటంకాలు ఎదురైనను ఎన్ని కుట్రలు పన్నినను వాటన్నింటిని ఎదుర్కొంటూ, అందరినీ సమన్వయపరుస్తూ,బీసీలంత ఐక్యంగా ఉండి పార్లమెంట్లో చట్టపరంగా బిల్లులు ఆమోదం పొందునట్లు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ బిల్లులు లేని పోని కోరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకుపొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షనల్ వద్ద వ్యక్తి దారుణ హత్య







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో బైపాస్ రోడ్డులో మద్యం మత్తులో నాగయ్య పల్లి గ్రామానికి చెందిన చెట్టిపల్లి పరశురాం (39) అనే వ్యక్తిని అత్యంత కిరాతకంగా గొడ్డలితో నరికి హత్య చేసినట్లుగా సమాచారం వేములవాడ బింగి మహేష్ వద్ద గత కొంతకాలంగా మృతుడు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు .సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి ఎస్సైలు రమేష్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది విచారణ చేపట్టారు.

## పలు శుభకార్యాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజక వర్గంలోని మన్నెగూడెం మల్యాల వేములవాడ పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ సర్పంచులు నరేష్ లక్ష్మీ నారాయణ మాజీ ఎంపిటీసీలు రవీందర్ రావు సాగర్ ఇబ్రహీం గుడిసె సదానందం బొడిగె అనిల్ గౌడ్ శ్రీనివాస్ వెంకటేష్ జనార్ధన్ శ్రీనివాస్ రెడ్డి విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ఢిల్లీ అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్ రవీందర్




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లింపు చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపం లో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ డైరెక్టర్ కు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతా చార్యులు మరియు గొట్టం గిరి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వివాహానికి హాజరు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైష్య సంఘ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ తమ్ముడు కంచర్ల శ్రీనివాస్ గారి కుమార్తె వివాహ వేడుకలో కామారెడ్డి లోని సత్య గార్డెన్సలో ఘనంగా చేశారు అందులో ఆహ్వాణం మేరకు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాలువ సుజాత గారిని మరియు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణహాజరయ్యి నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు .వారితోపటు మాజీ జడ్పీటీసీ సామేల్, మాజీ ఫ్యాక్స్అధ్యక్షులు బోర్వెల్ సాయిలు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి శేఖావత్ ఆలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, కూర బాలకిషన్,తదితరులు పాల్గొన్నారు.

